TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 39 | శనివారం, 21 సెప్టెంబర్, 2024 | పేజీలు 05 | వేల రూ: 04/-

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

### హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే

## కాన్వాయ్‌పై కాల్పులు

- కాల్పుల్లో ఎమ్మెల్యే అనుచరుడికి గాయాలు
- ముఠా తగాదాలుగా భావిస్తున్న పోలీసులు
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



హర్యానాలోని పంచకులలో శుక్రవారం సాయంత్రం కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రదీప్ చౌదరి కాన్వాయ్‌పై కాల్పులు జరిగాయి. ఈ దాడి ఘటనలో ఎమ్మెల్యే అనుచరుడికి గాయాలయ్యాయి. అతనికి రెండు చోట్ల బుల్లెట్ గాయాలు అయ్యాయి. సదరు అనుచరుడికి నేర కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఈ కాల్పుల వెనుక ముఠా తాగాదాలు ఉండవచ్చునని ప్రాథమికంగా భావిస్తున్నారు. కాల్పుల ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### పండుగ కానుక

# అందేనా?!

- ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ ప్రశ్నార్థకం
- పవర్ లూమ్స్‌కు ఆర్డర్స్ ఇవ్వని సర్కార్
- స్వశక్తి సంఘాల ద్వారా పంపిణీ చేస్తామంటున్న సీఎం
- ఒక్కో మహిళకు రెండు చీరలు ఇస్తామంటూ ప్రకటన

ఈ ఏడాది పేద మహిళలకు బతుకమ్మ పండుగ చీరల పంపిణీపై సందిగ్ధం నెలకొంది. గత ఏడేళ్లుగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా చీరలను పంపిణీ చేస్తోంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ పండుగకు చీరల పంపిణీపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన బతుకమ్మ చీరల పథకం ఏడు సంవత్సరాల పాటు నిరాటంకంగా కొనసాగింది.




### కాంగ్రెస్‌ను నడిపించేది..

## అర్బన్ నక్సల్స్



- విద్వేష దెయ్యం’ ఆ పార్టీలో ప్రవేశించింది
- అబద్ధం, ద్రోహం.. కాంగ్రెస్ లక్షణాలు
- తెలంగాణ సమాజానికీ ఆ పార్టీ ద్రోహం
- నిప్పులు చెరిగిన ప్రధాని నరేంద్ర మోదీ

వార్ధా, సెప్టెంబరు 20: కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. ఆ పార్టీని తుక్డే తుక్డే గ్యాంగ్, అర్బన్ నక్సలైట్లే నడిపిస్తున్నారని, వీరంతా అత్యంత అవినీతిపరులని, విభజనవాదులని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 138 ఏళ్ల వయసున్న కాంగ్రెస్ పార్టీ చివరకు గణపతిని పూజించినా ద్వేషిస్తోందని అన్నారు.

### ముస్లింలు ఎక్కువుంటే

## పాకిస్థానా?

- మీ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వండి
- కర్ణాటక హైకోర్టు జడ్జికి సుప్రీం ఆదేశం

ఓ కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద చేసిన వ్యాఖ్యలను శుక్రవారం సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. దీనిపై నివేదిక సమర్పించాలని ఆ హైకోర్టును ఆదేశించింది.





### హైదరాబాద్‌లోని పలు

## ప్రాంతాల్లో భారీ వర్షం

- శుక్రవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం
- ఉప్పల్, నాగోలు, హయత్ నగర్, హిమాయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షం
- జలమయమైన రహదారులు

హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం వేడిగా ఉంది. రాత్రి సమయానికి మాత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.

మిగత 2 లో

### తిరుపతి లడ్డూ వివాదంపై తీవ్రంగా

## స్పందించిన రాహుల్ గాంధీ



- శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వార్తలపై రాహుల్ గాంధీ ఆందోళన
- ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు వెంకటేశ్వరస్వామి ఆరాధ్య దైవమన్న రాహుల్
- లడ్డూ విషయం ప్రతి ఒక్క భక్తుడినీ బాధపెడుతోందని వ్యాఖ్య

తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ వివాదంపై లోక్ సభలో ప్రతిక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిపారనే వార్తలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రుపతిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రసాదం అపవిత్రమైందన్న వార్తలు కలకలం రేపుతున్నాయని పేర్కొన్నారు. బాలాజీ మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు ఆరాధ్య దైవమని రాసుకొచ్చారు. లడ్డూ కల్తీ జరిగిందనే విషయం ప్రతి భక్తుడినీ బాధపెడుతోందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని చాలా క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశంలో అధికారులు మతపరమైన ప్రదేశాల పవిత్రతను కాపాడాలని సూచించారు. బీజేపీ సీనియర్ నేత సునీల్ దియోధర్ కూడా తిరుపతి లడ్డూ అంశంపై స్పందించారు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లు ఏపీలో బస్సు టికెట్లపై జెరూసలేంను ప్రమోట్ చేశారని, హిందూ ఆలయాలను ధ్వంసం చేశారని, హిందూ గుళ్లలో క్రైస్తవ ఉద్యోగులను పెట్టారని, ట్యాక్స్ పేయర్స్ డబ్బులను చర్చిల కార్యకలాపాల కోసం ఉపయోగించాడని ఆరోపించారు.

# హైడ్రాకు విస్తృత అధికారాలు


- సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చేం దుకు కేబినెట్ నిర్ణయం ..
- మహిళాయూనివర్సి టీ పేరును వీర నారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయంగా మార్పు
- పొట్టి శ్రీరాములుయూనివర్సి టీ పేరును సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వ విద్యా లయం గా మార్పు .
- కొండా లక్ష్మ ణ్ బాపూజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాం డ్లూమ్ టెక్నా లజీ
- ఎస్ఎల్బీసీ టన్నె ల్ రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం
- ఏటూరునాగారం లో అగ్నిమాపక కేం ద్రం ఏర్పా టుకు క్యాబినెట్ ఆమోదం .. 35 మం ది సిబ్బం దితో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం



### నా అటెన్షన్ ఎవరూ

## డైవర్షన్ చేయలేరు

- ప్రకాశం జిల్లా మద్దిరాలపాడులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం
- ప్రజలతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- తనకు అడ్మినిస్ట్రేషన్ తెలియదని ఏ2 అంటున్నాడని వెల్లడి
- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారని విమర్శలు



ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందాలి... ప్రతి కుటుంబానికి సంక్షేమం అందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు

# పండుగ కానుక అందేనా?!

భూపాలపల్లి, సెప్టెంబరు 20 ఈ ఏడాది పేద మహిళలకు బతుకమ్మ పండుగ చీరల పంపిణీపై సందిగ్ధం నెలకొంది. గత ఏడేళ్లుగా మహిళలకు రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా చీరలను పంపిణీ చేస్తోంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ పండుగకు చీరల పంపిణీపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన బతుకమ్మ చీరల పథకం ఏడు సంవత్సరాల పాటు నిరాటంకంగా కొనసాగింది. కొవిడ్ సమయంలోనూ ఈ సంప్రదాయాన్ని ఆపలేదు. కానీ, ఈ ఏడాది తయారీదారులకు ఆర్డర్లు ఇవ్వకపోవడం.. బతుకమ్మ పండుగ ఇంకా కొద్ది రోజు లు మాత్రమే ఉన్నప్పటికీ చీరల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లను ప్రారంభించక పోవడంతో ఈసారి లేనట్లేనని అధికారులు అంటున్నారు. ప్రతీ ఏటా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఒక కోటి చీరలను 250 రకాల డిజైన్‌లలో, 10కిపైగా ఆకర్షణీయమైన రంగుల్లో మహిళలకు పంపిణీ చేసేవారు. ఈ ఏడాది మాత్రం ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వల్ల పేద మహిళలు ఉచితంగా చీరల నందుకోవడమే కాకుండా, నేత కార్మికులు, కార్మికులు, వాహనదారులు కూడా ఆర్థికంగా లబ్ధి పొందేవారు. ఈ పథకం ఆపివేయడం వల్ల ఆయా వర్గాలు ప్రభావితమయ్యే పరిస్థితి ఉత్పన్నమైంది. 2017 నుంచి ఏటా ప్రభుత్వం సుమారు రూ.330 కోట్ల నుంచి రూ.350 కోట్ల వరకు బడ్జెట్‌తో సుమారు ఒక కోటి చీరల కో సం ఆర్డర్లు ఇచ్చేది. అందులో 90 శాతం సిరిసిల్లలో తయారు చేయించేవారు, మిగతావి కరీంనగర్, వరంగల్‌లో తయారయ్యాయి. ఈ చీరల పంపిణీని రంజాన్, క్రిస్మస్ పండుగలకు కూడా కొనసాగించారు. గత ఏడాది బీఆర్ఎస్ ప్రభుత్వం 250 డిజైన్‌లలో 1.02 కోట్ల చీరలు పంపిణీ కేంద్రాలకు పంపింది. ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో పంపిణీని నిలిపివేశారు. అవి ఇప్పటికీ అలాగే ఉన్నాయని చెబుతున్నారు. అయితే స్వశక్తి సంఘాల మహిళలకు కోటి 30 లక్షల చీరలు పంపిణీ చేసేందుకు త్వరలో ఆర్డర్ ఇవ్వబోతున్నట్లు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల స్వయం శక్తి సంఘాల మహిళలు ఉన్నారని, గతంలో ఇచ్చిన బతుకమ్మ చీరల నాణ్యత సరిగ్గా లేకపోవడం వల్ల ఆ చీరలు ఎందుకు పనికిరాకుండా పోయాయని, అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా, ఈ చీరల పంపిణీపై నేత కార్మికులు, ఇతర వర్గాల భవిష్యత్తు కూడా ఆధారపడి ఉన్నందున అన్నీ బేరీజు వేసుకొని ఒక్కో మహిళకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. ఇప్పటికిప్పుడు ఆర్డర్ ఇచ్చినాఆ చీరలు తయారు కావడానికి కనీసం నాలుగు నెలల సమయం పడుతుందని, ఈ నిర్ణయం ఏప్రిల్, మే మాసాల్లో తీసుకొని ఉంటే బతుకమ్మ పండుగకు చీరలు అందేవని నేత కార్మిక వర్గాలు చెబుతున్నాయి. బతుకమ్మ చీరల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బేషజాలకు పోవడం వల్లే ఈ పరిస్థితి ఉత్పన్నమైందని అంటున్నారు. జిల్లాలో 1.14లక్షల మంది అర్హులు భూపాలపల్లి జిల్లాలో ఈ ఏడాది బతుకమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు బ్రేక్ పడినప్పటికీ త్వరలో ఒక కోటి 30లక్షల చీరలు పంపిణీ చేయబోతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దరిమిలా జిల్లాలో ఉన్న తెల్ల రేషన్ కార్డుదారులందరూ చీరలు ఉచితంగా పొందేందుకు అర్హులుగా గుర్తించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ లెక్కన భూపాలపల్లి జిల్లాలో మొత్తం 1.14లక్షల మంది అర్హులు ఉన్నట్లు గుర్తించారు. ఇందులో అత్యధికంగా భూపాలపల్లిలో 19,401 మంది, అత్యల్పంగా పలిమెల మండలంలో 2,087 మంది లబ్ధిదారులు ఉన్నారు. అయితే స్వశక్తి సంఘాల మహిళలని ప్రామాణికంగా తీసుకుంటే మాత్రం లబ్ధిదారుల సంఖ్య మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.

# నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు

గత పాలకుల దోపిడీ, దౌర్జన్యాలు, దుర్మార్గాలతో గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెట్టేందుకు యజ్ఞంలా పని చేస్తున్నామని, నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదిస్తే రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా చేసి చూపుతామని స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు నియోజకవర్గం మద్దిరాలపాడులో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజలు బుద్ధి చెప్పడంతో ఇంట్లో కూర్చున్నారు! ప్రజలు బుద్ధి చెప్పడంతో ఓడిపోయి ఇంట్లో కూర్చుని 3 నెలల్లోనే అది చేయలేదు...ఇది చేయలేదు అని మాట్లాడుతున్నారు. వారు 6 నెలలదాకా ఒక్కసారైనా చేశారా? మూడు బోట్లను కృష్ణానదిలో వదిలి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీయాలని చూశారు. ఆ పడవలు వేగంగా వచ్చి కౌంటర్ వెయిట్ ను ఢీ కొట్టాయి. అదే గేట్లను ఢీకొట్టి ఉంటే పెద్ద ప్రమాదం ఏర్పడేది. సొంత బాబాయిని చంపి గుండె పోటు అని ప్రచారం చేశారు...తర్వాత నారాసుర రక్త చరిత్ర అని నాపై రాశారు. నేరాలు చేసి ఎదుటి వారిపై నెట్టడం అలవాటుగా మారింది. రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు. ముంబయి నటిని సంబంధం లేని కేసుల్లో ఇరికించి ఇబ్బందులు పెట్టారు... చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే మళ్లీ విమర్శలు చేస్తున్నారు. ఏ2 మాట్లాడుతున్నాడు... నాకు అడ్మినిస్ట్రేషన్ గురించి తెలిదంట. నా అటెన్షన్ ఎవరూ డైవర్షన్ చేయలేరు. ప్రతి ఇంటికీ విద్యుత్, నీటి కనెక్షన్ ఇస్తాం. దీపావళి రోజున ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభిస్తాం అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఇల్లులేని ప్రతి కుటుంబానికి సొంతిల్లు నిర్మాణం ఈ గ్రామంలో 200 కుటుంబాలకు ఇళ్ల లేవు... వారందరికీ స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం. తద్వారా బలహీన వర్గాలు కూడా ఆర్థికంగా బలపడతాయి.గాడి తప్పిన పాలన గాడిన పెడుతున్నాం. ప్రభుత్వ ఆస్తులు, పరువును కాపాడుతున్నాం విచ్చలవిడితనంతో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ప్రభుత్వానికి కూడా పరువు, ఆస్తులు ఉంటాయి. వాటిని పోగొట్టుకోకూడదు. అందుకే ప్రభుత్వ ఆస్తులు, పరపతిని కాపాడుకుంటూ వస్తున్నాం. 7 ప్రధాన అంశాలపై శ్వేత పత్రం విడుదల చేసి వాస్తవాలు మీ కళ్లముందు ఉంచాం. శాఖలపై సమీక్షలు చేస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది. కేంద్రం నుండి వచ్చిన నిధులు దారి మళ్లించారు. పంచాయతీలకు రూ.990 కోట్లు ఇవ్వలేదు...వాటిని మేమొచ్చి ఇవ్వడంతో కేంద్రం నుండి రూ.12 వందల కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ వచ్చింది. అన్ని రంగాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం జల్ జీవన్ మిషన్ పథకం తీసుకొచ్చింది. ఆ పథకాన్ని కూడా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. చాలా రాష్ట్రాలు రాష్ట్రవాటా నిధులు ఖర్చు పెట్టి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ మన రాష్ట్రంలో ఇచ్చిన నిధులు కూడా ఖర్చు చేయకుండా దారి మళ్లించారు. అందుకే మళ్లీ సమీక్షలు చేసి రూ.500 కోట్లు రాష్ట్ర వాటా విడుదల చేసి పనులు ప్రారంభించాలని నిర్ణయించాం. అందుబాటులో ఉంటే ఉచితంగా ఇసుక తెచ్చుకోండి మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వడమే లక్ష్యం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. కూటమి ప్రభుత్వం రాకుండా ఉంటే మీ భూమి మీకు దక్కకుండా పోయేది. ఇక్కడే గుండ్లకమ్మ ఉంది. మీకు అందుబాటులో ఉన్న చోటనుండి స్వేచ్ఛగా ఇసుక తీసుకెళ్లండి. మీకు ఎక్కడ కావాలంటే అక్కడి నుండి ఇసుక తీసుకెళ్లండి. కానీ అతిగా తవ్వకుండా భూగర్భ జలాలకు ఇబ్బంది లేకుండా తవ్వకాలు చేయాలని సూచిస్తున్నా. ఇసుక దొరకని ప్రాంతాల వారు 24 గంటల పాటు బుక్ చేసుకునే సదుపాయం కల్పించాం. కేంద్రం కూడా మంచి కార్యక్రమాలు చేస్తోంది... వాటిని కూడా వినియోగించుకుందాం.

# సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చేం దుకు కేబినెట్ నిర్ణయం

ముఖ్య మం త్రి రేవం త్ రెడ్డి అధ్య క్షతన జరిగిన మం త్రివర్గ సమావేశం లో కీలక నిర్ణయాలు తీసుకున్నా రు. హైడ్రాకు విస్తృ త అధికారాలు ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుం ది. సన్న వడ్లకు 500 బోనస్ ఇచ్చేం దుకు కేబినెట్ నిర్ణయం చిం ది. హైదరాబాద్ నగరం లో చెరువులు, నాలాలు ఆక్రమిం చి అక్రమ కట్టడాలు నిర్మిం చిన వారు ఎం తటి వారైనా వదిలేది లేదని, హైడ్రా వాటిని నేలమట్టం చేస్తుం దని ఇటీవల ఓ కార్య క్రమం లో ముఖ్య మం త్రి రేవం త్‌రెడ్డి చెప్పి న సం గతి తెలిసిం దే. ఈ క్రమం లోనే హైడ్రాకు కేబినెట్‌లో విస్తృ త అధికారాలు కల్పి స్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుం ది. కేబినెట్ తీసుకున్న నిర్ణయాల గురిం చి మం త్రులు పొం గులేటి, కోమటిరెడ్డి, ఉత్తమ్ మీడియా సమావేశం లో తెలిపారు.మహిళాయూనివర్సి టీ పేరు చాకలి ఐలమ్మ , పొట్టి శ్రీరాములుయూనివర్సి టీ పేరును సురవరం ప్రతాప్ రెడ్డి, కొం డా లక్ష్మ ణ్ బాపూజీ హ్యాం డ్లూమ్ టెక్నా లజీగా పేరు నిర్ణయం జరిగిం దని మం త్రి పొం గులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. హైడ్రాకు చట్ట భద్రత కల్పిం చామన్నా రు. కోర్ హైదరాబాద్‌కు చెరువులు, కుం టలు, నాళాలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో కట్టిన అక్రమ నిర్మా ణాలను హైడ్రా తొలగింపులు చేపడుతుం దన్నా రు. ఓఆర్ఆర్ లోపల ఉన్న 27 అర్బ న్ లోకల్ బాడీలు, 51 గ్రామ పం చాయితీలు హైడ్రా పరిధిలో ఉన్నా యన్నా రు. హైడ్రాకు పూర్తి స్వే చ్ఛ ఇచ్చా మని.. 169 మం ది అధికారులు.. 946 మం ది అవుట్ సోర్సిం గ్ ఉద్యో గుల కేటాయిం పు చేశామన్నా రు. ట్రిబుల్ ఆర్ అలైన్మెం ట్ ఖరారు చేసేం దుకు 12 మం ది ఉన్న తాధికారులతో కమిటీ వేశామన్నా రు. ఎస్ఎల్బీసీకి సం బం ధిం చిన 4637 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిం దని మం త్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడిం చారు. సెప్టెం బర్ 2027 వరకు ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేసి ప్రజలకు అం కితం చేస్తామన్నా రు. ఎస్ఎల్బీసీ నుం చి ప్రతీ రోజు 4వేల క్యూ సెక్కు లు.. సం వత్స రానికి 30 టీఎం సీల నీళ్లు 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నా రు. ఎస్ఎల్బీసీ పనులు తాను ఇరిగేషన్ మం త్రిగా ఉం డగా పూర్తి కావడం ఎం తో ఆత్మ సం తృ ప్తినిస్తుం దన్నా రు. కాళేశ్వ రం మీద లక్ష కోట్లు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు నీళ్లు రాలేదు. కానీ ఎస్ఎల్బీసీ పనులకు 4 వేల కోట్లు ఖర్చు చేస్తే 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నా రు. 40 కిలోమీటర్ల పనుల్లో ఇం కా 9 కిలోమీటర్లు సొరం గం పూర్తి చేయాల్సి ఉం దన్నా రు. 20 నుం చి 30 నెలల్లో పనులు పూర్తి అవుతాయన్నా రు. ఈ ఖరీఫ్ పం ట నుం చే సన్న ధాన్యం కు 500 రూపాయల బోనస్ ఇవ్వా లని నిర్ణయిం చామన్నా రు. జనవరి నుం చి అన్ని రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామన్నా రు. నల్గొం డ జిల్లా ప్రజలకు మం చి రోజని.. కేసీఆర్ అసెం బ్లీలో ఎస్ఎల్బీసీ గురిం చి వ్యం గ్యం గా మాట్లాడారని మం త్రి కోమటిరెడ్డి వెం కటరెడ్డి పేర్కొ న్నా రు. ఫ్లోరైడ్ కు శాశ్వ త పరిష్కా రం ఎస్ఎల్బీసీ అని వెల్లడిం చారు. గతం లోనే మేనిఫెస్టోలో ఎస్ఎల్బీసీ పూర్తి చేసి పొలాలకు నీళ్లు ఇస్తామని చెప్పా మన్నా రు. శ్రీశైలం లో డెడ్ స్టోరేజ్ ఉన్న గ్రావిటీ ద్వా రా నీళ్లు ఇవ్వొ చ్చ న్నా రు. 24 నెలల్లో పనులు పూర్తి చేసేలా కం పెనీ ప్రతినిధులతో మం త్రులు చర్చిం చారన్నా రు. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యే లా తనను అమెరికా పం పి సం బం ధిత అధికారులతో సమావేశాలు నిర్వ హిం చేలా చేశారన్నా రు. మిషన్ భగీరథలో నల్గొం డ జిల్లాలో 4 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు.

# ముస్లింలు ఎక్కువుంటే పాకిస్థానా?

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20: ఓ కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద చేసిన వ్యాఖ్యలను శుక్రవారం సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. దీనిపై నివేదిక సమర్పించాలని ఆ హైకోర్టును ఆదేశించింది. యజమాని-అద్దెదారు మధ్య తలెత్తిన వివాదంపై విచారణ జరిపే సమయంలో బెంగళూరులోని ముస్లిం మెజార్టీ ప్రాంతాన్ని పాకిస్థాన్‌గా అభివర్ణించారు. మరో సందర్భంలో ఆ కేసును వాదించిన మహిళా న్యాయవాదిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. "ఎదుటి పక్షం గురించి ఆమెకు చాలా తెలిసినట్లుంది. ఎంతగా అంటే వారి లోదుస్తుల రంగు కూడా చెప్పేటంతగా..." అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పందించారు.

రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టును ఆదేశించారు. దీనిపై ఆయన ఆధ్వర్యంలోని ఐయుదురు సభ్యుల ధర్మాసనం కూడా విచారణ జరిపింది. కేసుల విచారణ సందర్భంగా న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై తక్షణమే మార్గదర్శకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది.

# హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి వాతావరణం వేడిగా ఉంది. రాత్రి సమయానికి మాత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రామంతాపూర్, ఉప్పల్, నాగోలు, వనస్థలిపురం, ఎల్బీనగర్, హయత్ నగర్, నారాయణగూడ, హిమాయత్ నగర్, ముషీరాబాద్, రాజేంద్ర నగర్, మలక్‌పేట, చంపాపేట, సరూర్ నగర్, కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట, బాలానగర్, జీడిమెట్ల, షాపూర్ నగర్, సూరారం, సుచిత్ర, కోఠి, అబిడ్స్, నాంపల్లి, బషీర్ బాగ్, నాంపల్లి, చిక్కడపల్లి, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీ నగర్, అడిక్ మెట్, జవహర్ నగర్, కవాడిగూడ, దోమల్ గూడ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో రోడ్లు జలమయమయ్యాయి. రాత్రి సమయంలో ఇళ్లకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

# కాంగ్రెస్‌ను నడిపించేది.. అర్బన్ నక్సల్స్

"ఈ రోజు మీరు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ.. నాడు మహాత్మాగాంధీ వంటి గొప్ప నాయకులు కలిసి నడిపిన పార్టీ కాదు" అని వ్యాఖ్యానించారు. 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా మహారాష్ట్రలోని వార్ధాలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కాంగ్రెస్‌లోకి విద్వేషమనే దెయ్యం ప్రవేశించింది. ఆ పార్టీలో దేశ భక్తి అనే ఆత్మ నశించిపోయింది. విదేశాల్లో మాట్లాడుతున్న ఆ పార్టీ నాయకులు(రాహుల్‌గాంధీ పేరు ప్రస్తావించకుండా) భారత వ్యతిరేక ఎజెండాను ఎంచుకున్నారు. అవినీతిమయమైన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్సే. అత్యంత అవినీతిమయమైన కుటుంబం ఏదైనా ఉంటే అది రాచరిక కుటుంబమే(గాంధీల కుటుంబం). గణపతిని పూజించడాన్నీ వారు జీర్ణించుకోలేకపోతున్నారు. నేను గణపతిని పూజించేందుకు వెళ్తే.. తమ బుజ్జగింపు రాజకీయాల కోసం దానిపై కూడా కాంగ్రెస్ విమర్శలు చేసింది. కర్ణాటక(కాంగ్రెస్ ప్రభుత్వం)లో గణపతిని జైల్లో పెట్టారు. మరో గణపతి విగ్రహాన్ని పోలీసు జీపు ఎక్కించారు. గణపతిని ఇంతలా అవమానించినా మహారాష్ట్రలోని కాంగ్రెస్ మిత్రులు శివసేన(యూబీటీ), ఎన్సీపీ(ఎస్పీ)లు నోటికి తాళాలు వేసుకున్నాయి. వారి ద్వంద్వ రాజకీయాల పట్ల మనంగా అప్రమత్తంగా ఉండాలి. అబద్ధం, ద్రోహం అనేవి కాంగ్రెస్ హాల్‌మార్క్. ఈ పార్టీ విషయంలో మహారాష్ట్ర ప్రజలు జాగ్రత్తగా ఉండాలి" అని ప్రధాని వ్యాఖ్యానించారు.

### తెలంగాణలో ఇచ్చిన హామీలేమయ్యాయి?

అన్నదాతల ఆశలను, ఆకాంక్షలను ధ్వంసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మరో అవకాశం ఇవ్వద్దని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. రాజకీయాలు, అవినీతి కోసమే రైతులను వాడుకుందని దుయ్యబట్టారు. "గత ఏడాది తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ లెక్కకు మిక్కిలిగా హామీలు గుప్పించింది. కానీ, అధికారంలోకి వచ్చాక వాటన్నింటినీ అటకెక్కించి.. తెలంగాణ సమాజానికి ద్రోహం చేసింది" అని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ప్రయత్నించలేదని విమర్శించారు. "కళాకారులు కేవలం కళాకారులుగా ఉండిపోవాలని, వారంతా వ్యాపార వేత్తలుగా ఎదగాలన్నది మా ఆలోచన" అని ప్రధాని తెలిపారు. మోదీ మహారాష్ట్ర పర్యటనపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. "మహాత్మాగాంధీ-నాథూరాం గాడ్సేల మధ్య ప్రధాని ఎక్కడున్నారు" అని నిలదీసింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్.. ప్రధానికి 3 ప్రశ్నలు సంధించారు. "రైతుల ఆత్మహత్యలు నిలువరించేందుకు బీజేపీ ఏం చేసింది? అటవీ హక్కుల చట్టం అమలులో ఆదివాసీల హక్కులను ఎందుకు పక్కన పెట్టింది? గాంధీ-గాడ్సేల మధ్య ప్రధాని ఎక్కడ ఉన్నారు?" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. మహారాష్ట్రలోనే రోజుకు సగటున ఏడుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, దీనిని మోదీ ఎందుకు ప్రస్తావించలేదని జైరాం నిలదీశారు.

# తెలియదు.. గుర్తులేదు.. మర్చిపోయా

- కాళేశ్వరం కమిషన్ ప్రశ్నలకు అధికారుల జవాబులివి
- వారిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషన్
- నేడు నాణ్యత నియంత్రణ విభాగం ఇంజనీర్ల విచారణ

హైదరాబాద్, సెప్టెంబరు 20 : 'తెలీదు. గుర్తులేదు.. మర్చిపోయా' ..కొన్నాళ్ల క్రితం వచ్చిన ఓ సూపర్‌హిట్ సినిమాలో హీరో డైలాగులు కావివి.. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు అధికారులు చెప్పిన సమాధానాలు! విచారణలో భాగంగా కమిషన్ శుక్రవారం పలువురు అధికారులను ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణానికి ముందు, నిర్మాణం జరిగేటప్పుడు, జరిగాక.. మోడల్ స్టడీస్ ఎప్పుడు జరిగాయి? అని చీఫ్ ఇంజనీర్ శ్రీదేవిని కమిషన్ ప్రశ్నించగా.. 'చెబుదాం ఒకసారి, చేయలేదని మరోసారి ఆమె జవాబు చెప్పారు. దాంతో కమిషన్ 'అఫిడవిట్‌ను చూపిస్తూ... "మీరు దాఖలు చేసిన అఫిడవిట్ ఇది. ఇందులో పేర్కొన్న అంశాలకు కట్టుబడి ఉన్నారా?" అని నిలదీసింది. దీనికి ఆమె నుంచి ఏ సమాధానమూ రాకపోవడంతో.. 'స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్‌డీఎస్ఓ) సీఈగా మీ బాధ్యతలేంటి?' అని కమిషన్ మరో ప్రశ్న వేసింది. దానికీ ఆమె నీళ్లు నమిలారు.ఆ తర్వాత.. ఐఎస్‌కోడ్ (భారతీయ ప్రమాణాల సంస్థ కోడ్) ఏం చెబుతోంది? అని ప్రశ్నించగా.. వాటికి కూడా జవాబు చెప్పలేదు. దాంతో కమిషన్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. 'కమిషన్ ప్రశ్నలకు జవాబు చెప్పే పద్ధతి ఇదేనా? అఫిడవిట్‌లోని అంశాలకు కట్టుబడి ఉండకపోతే ఎలా? సొంతంలేని జవాబులు చెబుతారా' అని మండిపడింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు వరదలు ఎప్పుడొచ్చాయి అనే ప్రశ్నకు 'తెలియదు' అని.. 2020లో త్రీడీ మోడల్ స్టడీస్ బ్యారేజీలపై జరిగాయా అనే ప్రశ్నకు 'అవును' అని జవాబిచ్చారామె. 'తెలంగాణ ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబ్ (టీఎస్ఈఆర్ఎల్) 023లో మోడల్ స్టడీస్ చేసి, నివేదిక ఇచ్చిన విషయం మీకు తెలుసా' అనే ప్రశ్నకు ఆమె.. 'నాకు తెలియదు' అని జవాబు చెప్పడంతో కమిషన్ కంగుతింది. విచారణ జరిగినంత సేపు ఇలా ఆమె 'తెలియదు... గుర్తులేదు... మరిచిపోయా' తరహాలో జవాబులు చెప్పడం గమనార్హం.

### ఐఎస్ కోడ్ ప్రకారం మీ బాధ్యతలేంటి...?

'ఐఎస్ కోడ్ ప్రకారం ఎస్‌డీఎస్ఓ బాధ్యతలేంటీ...? ఐఎస్ కోడ్ 7349:2012కు అధికారులు కట్టుబడి ఉండాలా? వద్దా?' అని ఎస్‌డీఎస్ఓ చీఫ్ ఇంజనీర్ ప్రమీలను కమిషన్ ప్రశ్నించింది. అయితే.. ఆ బాధ్యత ప్రాజెక్టు అథారిటీదేనని ప్రమీల గుర్తుచేశారు. డ్యామ్‌సేఫ్టీ చట్టం అమల్లోకి వచ్చాకా... అందులోని క్లాజ్-46 ప్రకారం, వాటి కాళేశ్వరం బ్యారేజీల రక్షణ కోసం తీసుకున్న చర్యలేంటని కమిషన్ ప్రశ్నించగా... 'బ్యారేజీల రక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత డ్యామ్ ఓనర్(సంబంధిత చీఫ్ ఇంజనీర్)దేనన్నారు. 'గేట్ల మ్యానువల్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ప్రోటోకాల్స్‌ను బ్యారేజీల వద్ద అమలు చేశారా?' అని కమిషన్ ప్రశ్నించగా.. జవాబు చెప్పడానికి ఆమె తడబడ్డారు. దీంతో కమిషన్..'పేర్లు చెప్పొద్దు. మీ ఇబ్బందులు మాకు తెలుసు. ఒక ఇంజనీర్‌గా బదులివ్వండి' అని పేర్కొంది. దాంతో.. 'డ్యామ్ సేఫ్టీ చట్టం ప్రకారం వానాకాలానికి ముందు, తర్వాత బ్యారేజీలను తనిఖీ చేసి, నివేదిక ఇవ్వాల్సి ఉందని... అవి ఇవ్వలేదని ప్రమీల తెలిపారు. ఆ తర్వాత ఇదే విభాగానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ) విజయలక్ష్మిని కూడా కమిషన్ ప్రశ్నించింది. 'బ్యారేజీలను డ్యామ్‌లుగా పరిగణనలోకి తీసుకుంటూ నోటిఫికేషన్ ఇచ్చారా? బ్యారేజీల విషయంలో మీ విధులు, బాధ్యతలేంటి?' అని ప్రశ్నించగా... 'వానాకాలానికి ముం దు, తర్వాత బ్యారేజీలు ఎలా ఉన్నాయనే దాన్ని పరిశీలించి, నివేదికలు ఇవ్వాల్సి ఉందని... ఆ నివేదికలు ఇవ్వలేదు' అని బదులిచ్చారు. నివేదికలు ఇవ్వనందువల్లే వాటిని పరిశీలించలేకపోయామన్నారు. 2023 అక్టోబరులో బ్యారేజీ కుంగిన తర్వాత ఏం చర్యలు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించగా.. ఏబీ పాండ్యా నేతృత్వంలోని డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానెల్ బ్యారేజీని పరిశీలించిందని, కుంగుబాటుకు కారణాలపై స్వతంత్ర కమిటీ వేయాలని ఏబీ పాండ్యా నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు. బ్యారేజీల నిర్మాణం జరగడానికి ముందు సమూనా అధ్యయనాలు పూర్తిస్థాయిలో జరగక ముందే నిర్మాణం ప్రారంభమైందని టీఎస్ఈఆర్ఎల్‌కు చెందిన రీసెర్చ్ ఇంజనీర్లు కమిషన్‌కు తెలిపారు. నీటిని నిల్వ చేయడమే మేడిగడ్డ కుంగుబాటుతో బాటు అన్నారం, సుందిళ్లలో సీపేజీలకు కారణమన్నారు. వరదలప్పుడు గేట్లు ఎత్తకపోవడం వల్ల బ్యారేజీపై నీటి ఒత్తిడి పెరిగి.. ఆ ఒత్తిడి ఇసుక పునాదుల నుంచి జారిపోవడానికి కారణమైందని వివరించారు. కాగా.. నీటిపారుదల శాఖలోని నాణ్యత నియంత్రణ విభాగానికి చెందిన 8 మం ది ఇంజినీర్లను కమిషన్ శనివారం ప్రశ్నించనుంది

# అత్యవసర సేవలందిస్తాం..

కొల్‌కతా : 41 రోజుల నుంచి సమ్మె చేస్తున్న పశ్చిమ బెంగాల్‌లోని జూనియర్ డాక్టర్లు శనివారం నుంచి అత్యవసర సేవలందిస్తామని ప్రకటించారు. ఒపిడి సర్వీస్‌లలోనూ, ఎంపిక చేసిన ఆపరేషన్లలోనూ పాల్గొనబోమని వైద్యులు స్పష్టం చేశారు. వైద్యుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చిన తరువాత వీటిని పున:ప్రారంభిస్తామని చెప్పారు. ప్రభుత్వంతో ఇప్పటి వరకూ జరిగిన రెండు విడతల చర్చల్లో కొన్ని డిమాండ్లకు ఆమోదం లభించడం, దక్షిణ బెంగాల్‌లో భారీ వరదల నేపథ్యంలో ఆరోగ్య సేవలందించాల్సిన పరిస్థితుల్లో అత్యవసర సేవలందించాలని నిర్ణయం తీసుకున్నారు. కొల్‌కతా ఆర్‌జి కర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన తరువాత నుంచి వైద్యులు సమ్మె నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. సమ్మె విరమించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా వైద్యులు సమ్మె విరమించలేదు. తరువాత జరిగిన చర్చల్లో కొల్‌కతా నగర పోలీస్ కమిషనర్ వినీత్ గోయల్ బదిలీకి, రాష్ట్ర వైద్య విద్యా డైరెక్టర్ కౌస్తవ్ నాయక్, ఆరోగ్య శాఖల డైరెక్టర్ దేవాశిష్ హల్దేర్‌లను వారి బాధ్యతల నుంచి తొలగించడానికి ప్రభుత్వం అంగీకరించింది. బుధవారం రాత్రి దాదాపు ఆరుగంటల పాటు చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వరద ప్రాంతంలో పర్యటనకు వెళ్లడంతో ఈ చర్చల్లో ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. ఈ చర్చల తరువాత గురువారం కొన్ని ముఖ్యమైన సూచనలతో ప్రిన్సిపల్ సెక్రటరికీ లేఖ రాసారు. తగినన్ని డ్యూటీ గదులు అందుబాటులో ఉంచాలని, వాష్‌రూమ్‌లు, సిసి టివిలు ఏర్పాటు చేయాలని, నిఘా కోసం మహిళా పోలీసులు, మొబైల్ పోలీస్ బృందాలు, సెంట్రల్ హెల్ప్ లైన్లను అందుబాటులో ఉంచాలని లేఖలో స్పష్టం చేశారు.



# హెజ్‌బొల్లాపై భీకర దాడులకు పాల్పడ్డ ఇజ్రాయెల్..

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. లెబనాన్‌లో పేజర్లు, వాకీటాకీల పేలుళ్లతో యుద్ధవాతావరణం ఏర్పడింది. హెజ్‌బొల్లాను లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ దళాలు దాడులతో విరుచుకుపడుతున్నాయి. దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ రక్షణ దళాలు వైమానిక దాడులకు దిగింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఇప్పటివరకు దాదాపు వంద రాకెట్ లాంచర్లలో ఉన్న వెయ్యి రాకెట్లను చేసినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ రాకెట్లను ఇజ్రాయెల్ భూభాగంపై దాడి చేసేందుకు సిద్ధం చేయగా.. వాటిని ధ్వంసం చేసినట్లు తెలిపింది. హెజ్‌బొల్లా సభ్యులకు చెందిన పేజర్లు, వాకీటాకీల పేలుళ్ల ఘటనపై ఆ సంస్థ అధిపతి హసన్ నస్రల్లా ప్రసంగించారు. పేజర్లు, వాకీటాకీల పేలుళ్లతో ఇజ్రాయెల్ హద్దు మీరిందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇందుకు ప్రతీకారం తీర్చుకుంటామని శపథం చేశారు. అయితే, నస్రల్లా ప్రసంగిస్తున్న సమయంలోనే దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడటం గమనార్హం. ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణలతో దాదాపు ఏడాదిగా ఉద్రిక్తలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు లెబనాన్‌ను కూడా ఈ భయం పట్టుకుంది. దీంతో అమెరికాఅప్రమత్తమైంది. ఈ ప్రాంతంలో ఏడాది నుంచే అమెరికా తమ సైన్యాన్ని మోహరించింది. ప్రస్తుత దాడులతో మరింతగా అలెర్ట్ అయ్యింది. ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని హెజ్‌బొల్లా ప్రకటించడంతో.. యుద్ధ విమానాలు, నౌకలు, బలగాలతో సిద్ధమవుతోంది. మరోవైపు.. పేజర్లు, వాకీటాకీల పేలుళ్లతో అప్రమత్తమైన లెబనాన్.. ఇకపై తమ దేశం నుంచి వెళ్లే విమానాల్లో వాటిని తీసుకుపోవడాన్ని నిషేధించింది. అటు ఖతర్ ఎయిర్‌లైన్స్ కూడా దీనిపై ప్రకటన చేసింది. లెబనాన్ ఆదేశాలకు అనుగుణంగా బీరుట్ నుంచి రాకపోకలు సాగించే తమ విమానాల్లో పేజర్లు, వాకీటాకీలను నిషేధిస్తున్నట్లు స్పష్టం చేసింది.

# బాడీబిల్డర్ ఇలియా యెఫిమ్చిక్ మృతి



మిన్స్ సిటీ: అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'బెలారస్ బీస్ట్', 'ది మ్యూటంట్' బాహుబలి బాడీబిల్డర్ ఇలియా యెఫిమ్చిక్ అకస్మికంగా మరణించారు. ప్రతి రోజు ఏడు సార్లు భోజనం చేసే ఇలియా.. ఒక్క రోజులోనే 16500 కేలరీల ఆహారం తీసుకునేవారు. ఇలియా డైట్‌లో జపాన్ ప్రత్యేక వంటకం సుషి, 2.5 కేజీల మాంసం సాధారణం. ఆరడుగుల ఎత్తు, 61 అంగుళాల ఛాతి, 25 అంగుళాల బైసెప్స్‌తో బీస్ట్‌ను తలపించే దేహధారుద్యం ఇలియా సొంతం. ప్రొఫెషనల్‌గా ఎటువంటి క్రీడా పోటీల్లో ఇలియా పోటీపడలేదు. కానీ విలక్షణ బాడీబిల్డర్‌గా ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో విశేష అభిమానులను సంపాదించుకున్నాడు. 600 పౌండ్ల బెంచ్ ప్రెస్, 700 పౌండ్ల డెడ్‌లిఫ్ట్‌లతో రోజు జిమ్ వీడియోలు చేసే ఇలియా సోషల్ మీడియాలో బాడీబిల్డింగ్‌పై ఆసక్తి చూపించే యువతకు స్ఫూర్తిగా నిలిచారు. టీనేజర్‌గా బాడీబిల్డింగ్‌పై ఆసక్తి పెంచుకున్న ఇలియా 70 కేజీల బరువు నుంచి 160 కేజీల బరువుకు పెరిగాడు. కఠోర ట్రైనింగ్, క్రమశిక్షణ, ఫిజియా లజీ, న్యూట్రిషన్‌పై చక్కటి అవగాహనతో ఇలియా ప్రపంచం లోనే మేటి బాడీబిల్డర్‌గా ఎదిగాడు. 36 ఏండ్ల వయసులోనే ఇలియా గుండెపోటుతో మరణించటం బాడిబిల్డింగ్ యువతను షాక్‌కు గురి చేసింది. 'నా శరీర రూపాంతరం కొన్నేండ్ల పాటు కఠిన సాధన, క్రమశిక్షణతో కూడిన ట్రైనింగ్ ఫలితం. ఫిజియాలజీ, న్యూట్రిషన్‌పై మంచి అవగాహన కలిసొచ్చింది. యువతలో వర్క్ ఎథిక్స్‌ను నింపటంతో పాటు తమను తాము మార్చుకునే ప్రక్రియలో, ఏదైనా సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో చవిచూసే భయాలను అధిగమించేలా చేయటమే నా బాడీబిల్డింగ్ మిషన్ లక్ష్యం' అని ఇటీవల ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇలియా పేర్కొన్నాడు. సెప్టెంబర్ 6న ఇంట్లో ఉండగా ఇలియా గుండెపోటుతో ఇబ్బంది పడగా.. అతడి భార్య అనా సీపీఆర్ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఆసుపత్రికి తీసుకెళ్లిన తర్వాత గుండె స్పందించినా ఇలియా బ్రెయిన్ డెడ్ అయ్యారని వైద్యులు ధృవీకరించారు. సెప్టెంబర్ 11న ఇలియా ఆకస్మిక మరణం చెందారని రష్యా పత్రికలు తెలిపాయి.

# దళితుల ఇళ్లకు నిప్పు పెట్టడం 'జంగిల్ రాజ్'కి నిదర్శనం



పాట్నా : బీహార్ రాష్ట్రంలో బుధవారం అర్ధరాత్రి ల్యాండ్ మాఫియాకు చెందిన వ్యక్తులు దళితుల ఇళ్లకు నిప్పు పెట్టారు. ఈ దారుణ ఘటన నవాడా జిల్లాలో కృష్ణానగర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో 34 ఇళ్లు కాలిపోయాయి. 21 ఇళ్లు పూర్తిగా, 13 పాక్షికంగా కాలిపోయాయని, ప్రాణ నష్టం జరగలేదని నవాడా పోలీసులు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనకు పాల్పడిన 15 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై భారత న్యాయసంహిత చట్టం ప్రకారం సెక్షన్ 191 (2), 191(3), 190 (1), 352/351 (2) (3), 326 (జి), 303 (2), 111 (3), 61 సెక్షల కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆయుధాల చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ 1989 చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వ్యాస్ ముని అనే గ్రామస్తుని వాంగ్మూలం మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్‌లో 28 పేర్లను నమోదు చేశారు.కాగా, ఈ ఘటనపై కృష్ణానగర్ గ్రామంలోని మునేశ్వరి దేవి అనే ఓ గ్రామస్తురాలు మాట్లాడుతూ.. 'ల్యాండ్ మాఫియా గ్రూప్ ఇక్కడికి రాగానే పెద్ద పెద్దగా అరిచారు. మమ్మల్ని దుర్భాలాషలాడారు. ఇళ్లనుంచి బయటకు వెళ్లమని అరుస్తూ బాంబులు విసిరారు. నేను, నా పిల్లల ప్రాణాలు కాపాడుకోవడానికి వారిని తీసుకుని ఇంటి నుంచి బయటకు వచ్చాను' అని ఆమె అన్నారు. మరో గ్రామస్తుడు గోరేలాల్ రవిదాస్ మాట్లాడుతూ.. 'ఈ ఘటనలో ప్రధాన నిందితుడు నందూ పాశ్వాన్ మమ్మల్ని అంతకుముందు కూడా బెదిరించాడు. కానీ బుధవారం రాత్రి పాశ్వాన్ తన మనుషులతో కలిసి పెట్రోల్, తుపాకులు తీసుకుని వచ్చాడు. మొదట వారు గాల్లోకి పలురౌండ్లు కాల్పులు జరిపారు. ఆ తర్వాత పెట్రోల్ పోసి ఇళ్లను తగలబెట్టారు. ఆ సమయంలో మేము ఇంట్లో ఉన్న వస్తువుల్ని వదిలేసి.. ప్రాణాలను కాపాడుకోవడానికి ఇళ్ల నుంచి బయటకొచ్చేశాము' అని ఆయన అన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా మూడు కంట్రీ మేడ్ పిస్టల్స్, మూడు మిస్డ్ ఫైర్ రౌండ్ బుల్లెట్లు, రెండు కాట్రిడ్జ్‌లు, ఆరు మోటార్‌బైకులు స్వాధీనం చేసుకున్నారు.

# స్టార్ హోటల్‌లో మలవిసర్జన..

సింగపూర్‌లో పనిచేస్తున్న ఓ భారత కార్మికుడు.. గతేడాది క్యాసినో కోసం వెళ్లి మద్యం మత్తులో స్టార్ హోటల్ ఎంట్రెన్స్‌లోనే మలవిసర్జన చేసిన వ్యవహారాన్ని కోర్టు విచారించింది. ఈ కేసులో అతడిని దోషిగా తేల్చింది. ఈ క్రమంలోనే 400 సింగపూర్ డాలర్లు (రూ.25వేలు) జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. వర్క్ పర్మిట్‌తో సింగపూర్‌లో ఉంటున్న రాము అనే వ్యక్తి.. క్యాసినో ఆడేందుకు ప్రముఖ 'మెరీనా బే సాండ్స్' రిసార్ట్స్ అండ్ హోటల్‌కు వెళ్లాడు. అప్పటికే మద్యం తాగాడు. కొద్దిసేపు గ్యాంబ్లింగ్ ఆడిన అతడు.. బాత్‌రూమ్‌కు వెళ్లాలనుకున్నాడు. కానీ, అవి ఎక్కడున్నాయో తెలుసుకోవడం కష్టమైంది. మద్యం మత్తులో.. చివరకు ఎంట్రెన్స్ వద్ద ఫ్లోర్ మీదే విసర్జించాడు. అనంతరం అక్కడి నుంచి నేరుగా బయటకు వెళ్లిపోయాడు. ఇది గమనించిన భద్రతా సిబ్బంది.. సీసీటీవీల్లో అతడిని గుర్తించి ప్రజారోగ్య నిబంధనల కింద పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతేడాది అక్టోబర్ 30న చోటుచేసుకోగా.. ఇందుకు సంబంధించిన ఫొటో అప్పట్లో వైరల్‌గా మారింది. జూన్ 4న క్యాసినో కోసం రాము మళ్లీ అదే హోటల్‌కు వచ్చాడు. వెంటనే గుర్తించిన సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు అతడిని అరెస్టు చేశారు. విచారణలో రాము తన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడిని తీవ్రంగా మందలించిన న్యాయమూర్తి.. 400 సింగపూర్ డాలర్లు (సుమారు రూ.25వేలు) జరిమానా విధించారు.

# బైక్ రైడర్‌ను ఢీకొట్టిన ఎస్‌యూవీ కారు..

గురుగ్రామ్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘోర ప్రమాదంలో ఓ యువకుడు బైక్ రైడర్ మృతి చెందాడు. అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ కారణంగా ఈ ప్రమాదం జరిగింది.గురుగ్రామ్ లోని గోల్ఫ్ కోర్స్ రోడ్డులో ఓ ఎస్‌యూవీ కారు రాంగ్ డైరెక్షన్‌లో వెళ్తోంది. అయితే., అతివేగంతో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటన సెప్టెంబర్ 15 (ఆదివారం) ఉదయం 5.45 గంటలకు జరిగింది. అయితే ఈ భయానక వీడియో తాజాగా బయటకు వచ్చింది. రైడర్ ను న్యూఢిల్లీలోని ద్వారకలోని పోచన్ పూర్ నివాసి అక్షత్ గార్గ్ గా గుర్తించారు. అతను మోటార్‌సైకిల్ నడుపుతున్నప్పుడు హెల్మెట్, గ్లోవ్స్‌తో సహా సేఫ్టీ గేర్‌ను ధరించాడు. ఢీకొన్న వెంటనే అక్షత బైక్‌పై నుంచి ఎగిరిపడి రోడ్డుపై పడ్డాడు. అంబులెన్స్ త్వరగా వచ్చినప్పటికీ, అక్షత్ గార్గ్‌ను రక్షించలేకపోయారు. అక్షత్ స్నేహితుడు, 22 ఏళ్ల ప్రద్యుమన్ కుమార్ కూడా అదే రహదారి గుండా వెళుతున్నాడు. అతను మరో బైక్‌పై వెళ్తుండగా, మృతుడు అక్షత వెనుక నుంచి వస్తున్నాడు. ప్రమాదానికి సంబంధించిన ఈ వీడియో అతని స్నేహితుడి గోప్రో కెమెరాలో రికార్డు అయ్యింది. మొత్తం ఘటనపై విచారణ జరుపుతున్నారు. కారు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బెయిల్‌పై విడుదలయ్యారు. ఎస్‌యూవీ డ్రైవర్ కుల్దీప్ కుమార్ ఠాకూర్ ఘిటోర్ని నివాసి. అతను  కంపెనీకి సహ వ్యవస్థాపకుడు. వీడియో చూస్తే.. ఓవర్ స్పీడ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్పష్టమవుతోంది. ప్రస్తుతం ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# లాలూ యాదవ్‌పై కేసు నమోదు..

బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌పై జాబుకు భూమి ఇచ్చిన కేసులో విచారణ జరగనుంది. లాలూ ప్రసాద్ యాదవ్‌పై కేసును విచారించేందుకు సీబీఐకి కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపింది. ఢిల్లీలోని రోస్ అవెన్యూ కోర్టులో సీబీఐ ఈ సమాచారాన్ని అందించింది. ఈ కేసులో 30 మందికి పైగా నిందితులు ఉన్నారని దర్యాప్తు సంస్థ కోర్టుకు తెలిపింది. లాలూ యాదవ్‌ను ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి లభించింది. ఇతర నిందితులపై ఆంక్షల ప్రక్రియ కొనసాగుతోందని సీబీఐ కోర్టుకు తెలిపింది. ఇతర నిందితులపై కేసును విచారించేందుకు అనుమతి రావడానికి మరో 15 రోజులు పడుతుంది.

అనుమతి పొందే ప్రక్రియను వేగవంతం చేయాలని సీబీఐని కోర్టు కోరింది. అక్టోబరు 15న, చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకుని కోర్టు కేసును విచారించనుంది. ల్యాండ్ ఫర్ జాబ్ కేసులో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ యాదవ్, ఆయన చిన్న కుమారుడు, బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్, పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్, ఇతర నిందితులకు ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు గతంలో సమన్లు జారీ చేసింది. లాలూ, తేజస్వి, తేజ్ ప్రతాప్ సహా 8 మందికి సమన్లు పంపిన కోర్టు వారందరినీ అక్టోబర్ 7న కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. ఈడీ చార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుంది.

# ఇక అమెరికా కాలేజీల్లో నిరసనలు




శాక్రమెంటో : అమెరికా యూనివర్సిటీల్లో నిరసన కార్యకలాపాలను నియంత్రిస్తూ అనేక విశ్వవిద్యాలయాలు కొత్త విధానాలను అమలు చేస్తున్నాయి. దీనివల్ల అటు విద్యార్థులు, ఇటు ఫ్యాకల్టీ ఇరు పక్షాలపై ప్రభావం వుంటుందని విమర్శకులు వ్యాఖ్యానిస్తున్నారు. శిబిరాల ఏర్పాటుపై నిషేధాలు, ఎక్కడ, ఎప్పుడు, ఎలా ప్రదర్శనలు జరిగినా వాటిపై తీవ్రమైన ఆంక్షలు, విద్యార్థి సంఘాల రద్దుతో సహా కొత్తగా అనేక పాలనాపరమైన విధానాలను తీసుకువచ్చారు. వీటిని ఉల్లంఘించినట్లైతే కఠిన చర్యలు వుంటాయని స్పష్టం చేశాయి. ఉదాహరణకు చూసినట్లైతే, వెస్ట్రన్ రిజర్వ్ యూనివర్సిటీలో నిరసనలు చేపట్టాలంటే ఇకపై పాలకవర్గం అనుమతి తప్పనిసరి. రూట్‌గర్స్ యూనివర్సిటీలో కూడా ఆందోళనకారులు ముందుగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుంది. రాత్రి 11గంటల నుండి ఉదయం 6గంటల వరకు నిరసనలను ఇండియానా యూనివర్సిటీ నిషేధించింది. శిబిరాలనుఏర్పాటు చేయడం, గుర్తింపు తెలియకుండా మాస్కులు ధరించడాన్ని కాలిఫోర్నియా వర్సిటీ నిషేధించింది. మొత్తంగా 33 కేంపస్‌ల్లోనూ ఇది అమలవుతుంది. యూదువాదాన్ని విమర్శించడాన్ని నిషేధిస్తూ కొత్త విద్యార్థి ప్రవర్తనా నియమావళి విధానాలను తీసుకువస్తూ న్యూయార్క్ వర్సిటీ వివాదాస్పద చర్య తీసుకుంది. స్ప్రింగ్ సెమిస్టర్ సమయంలో అమెరికా వ్యాప్తంగా పాలస్తీనా అనుకూల ఆందోళనలు, నిరసనలు తలెత్తడంతో ఈ మార్పులను వర్సిటీలు చేపట్టాయి.

# ఖగోళ పరిశోధనలకు మస్క్ శాటిలైట్ల అంతరాయం..

ఈ భూమిపై మారుమూల ప్రాంతాలకూ ఇంటర్నెట్ సేవలు అందించాలన్న లక్ష్యంతో ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ శాటిలైట్లు పనిచేస్తున్న విషయం తెలిసిందే. గ్లోబల్ ఇంటర్నెట్ కనెక్టివిటీలో విప్లవాత్మక పురోగతికి శ్రీకారం చుట్టిన ఈ స్టార్‌లింక్ శాటిలైట్లు.. మరోవైపు విశ్వ పరిశోధనలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఖగోళ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. కొత్త తరం స్టార్‌లింక్ ఉపగ్రహాలు కీలకమైన రేడియో సిగ్నళ్లను బ్లాక్ చేస్తున్నాయని.. ప్రతి కొత్త ప్రయోగంతో పరిస్థితి మరింత దిగజారుతోందని నెదర్లాండ్స్‌కు చెందిన పరిశోధకులు చెబుతున్నారు. స్టార్‌లింక్ ఉపగ్రహాల సంఖ్య పెరుగుతుండటంతో ఖగోళ పరిశోధనల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇవి బ్లాక్ హోల్‌లు, సుదూర గెలాక్సీలపై చేపట్టే పరిశోధనలపై ప్రభావం చూపిస్తున్నాయని చెబుతున్నారు. విశ్వ అన్వేషణలో శక్తిమంతమైన నెట్‌వర్క్‌లో ఒకటైన 'ది యూరిపోయిన్ లో ఫ్రీక్వెన్సీ అర్రే రేడియో టెలిస్కోప్ నెట్‌వర్క్ సంస్థ స్టార్ లింక్ శాటిలైట్స్‌పై ఆందోళన వ్యక్తంచేస్తోంది. స్టార్‌లింక్ ఉపగ్రహాల ప్రయోగాల సంఖ్య పెరుగుతుండటం విశ్వ పరిశోధనలకు సవాలు విసురుతోందని చెబుతోంది. స్పేస్ ఎక్స్ తమ ప్రయోగాలను ప్రారంభించినప్పటినుంచి వాటి రేడియో ఉద్గారాలు.. ఎక్సోప్లానెట్స్, బ్లాక్ హోల్స్‌లాంటి వాటిని గుర్తించే LOFAR సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తున్నాయని వెల్లడిస్తున్నాయి. ఇవి పరిశోధనలకు ఆటంకం కలిగించి.. ఆవిష్కరణలను పరిమితం చేస్తున్నాయని చెబుతున్నారు.

"గత ఏడాది స్పేస్‌లో అడ్డుతగిలే సిగ్నళ్లను మేం గుర్తించాం. అవి భూఉపరితల కక్ష్యలో తిరుగుతున్న మొదటి తరం స్టార్‌లింక్ శాటిలైట్ల నుంచి వస్తున్నాయని కనుగొన్నాం" అని ఆ సంస్థ సైంటిఫిక్ అండ్ జనరల్ డైరెక్టర్ జెస్సికా డెంప్‌సే తెలిపినట్లు ఓ ఆంగ్ల మీడియా పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించేందుకు దాదాపు ఆరు వేలకు పైగా స్టార్‌లింక్ శాటిలైట్లు పనిచేస్తున్నాయి. ఇవి విడుదల చేసే ఎలక్ట్రోమ్యాగ్నటిక్ రేడియేషన్.. లోఫర్ లాంటి రేడియో టెలిస్కోప్‌ల సిగ్నళ్లకు అంతరాయం కలిగిస్తున్నాయి. మొదట్లో శాటిలైట్లలోని లోపపూరిత బ్యాటరీల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఖగోళ శాస్త్రవేత్తలు విశ్వసించారు. అయితే.. స్పేస్‌ఎక్స్ ఆధునికీకరించిన స్టార్‌లింక్ వీ2 మినీ శాటిలైట్ల ప్రయోగం తర్వాత ఇది మరింత పెరిగిందని చెబుతున్నారు. స్టార్‌లింక్ శాటిలైట్లు 30 రెట్లు ఎక్కువగా ఉద్గారాలను విడుదల చేస్తున్నాయని.. ఇవి అన్నింటిపైనా ప్రభావం చూపిస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.

# ట్రంప్ ర్యాలీపై రసాయన దాడి!

అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తుండగా.. ఎన్నికల బరిలో నిలిచిన ట్రంప్ ప్రచార ర్యాలీలో ఓ కలకలం రేగింది. ప్రచార ర్యాలీలో రసాయన దాడి జరిగిందనే అనుమానమే దీనికి కారణం.ట్రంప్ ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్న పలువురు ఒకే విధమైన వింత అనారోగ్య సమస్యలకు గురవడం తీవ్ర చర్చకు దారితీసింది. ర్యాలీలో పాల్గొన్న దాదాపు 20 మందికి పైగా కంటి, చర్మ సంబంధిత సమస్యలతో ఆసుపత్రుల పాలయ్యారు. అందరూ ఒకేలాంటి సమస్యలు ఎదుర్కోవడంతో రసాయనిక దాడి జరిగిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతవారం అరిజోనా లోని టక్సన్ లో ట్రంప్ ఎన్నికల ర్యాలీలో పాల్గొనగా.. భారీ ఎత్తున మద్దతుదారులు ఈ ర్యాలీకి హాజరయ్యారు. ర్యాలీ అనంతరం చాలామందికి కంటిచూపు మసకబారడం, ముఖం ఉబ్బడం వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఏర్పడ్డాయి. వీరిలో కొందరిని అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందించాల్సి వచ్చింది. దీనికి గల స్పష్టమైన కారణాలు తెలియకపోయినా.. ట్రంప్ లక్ష్యంగా దాడి జరిగినట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఈ ఘటనపై ఆరిజోనా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# చవకబారు విమర్శలు మానుకో!
# కేటీఆర్కు మంత్రి దామోదర హెచ్చరిక



సెప్టెంబర్ 20మెదక్ రిపోర్టర్ చవకబారు విమర్శలు మానుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మరోసారి హెచ్చరించారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ స్కీమ్లను పదేండ్లు భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్, ఇప్పుడు నీతులు చెప్పేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటని శుక్రవారం ట్విట్టర్ వేదిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హయాంలో హాస్పిటళ్లకు బకాయిలు విడుదల చేయకుండా, ప్యాకేజీల రేట్లు రివైజ్ చేయకుండా ఆరోగ్యశ్రీ పేషెంట్లకు వైద్యం అందకుండా చేశారని, ఈహెచ్ఎస్ కింద ట్రీట్మెంట్ కోసం పోయిన ఉద్యోగులు, పెన్షనర్లను కార్పొరేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు అవమానిస్తుంటే చోద్యం చూశారని ధ్వజమెత్తారు. మా వేతనాల్లో నుంచి కంట్రిబ్యూషన్ ఇస్తాం, స్కీమ్ను సమర్థవంతంగా అమలు చేయండంటూ ఉద్యోగులు, పెన్షనర్లు కోరినా మీరు పట్టించుకోలేదన్నారు. పదేండ్లు మోసం చేసింది చాలదన్నట్టు ఎన్నికల ముందు హడావుడిగా ఓ డమ్మీ జీవో ఇచ్చి మరోసారి ఉద్యోగులను మోసం చేసే కుట్రలు చేశారని ఆరోపించారు. ఉద్యోగులు మీ కుట్రలు, కుతంత్రాలు తెలుసుకోలేనంత అమాయకులేమి కాదని ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ఇలాంటి చవకబారు విమర్శలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, పదేండ్లలో మీరు చేయలేకపోయిన ప్యాకేజీల రివిజన్ను 6 నెలల్లోనే చేసి చూపించామన్నారు. కొత్తగా 163 రకాల ప్రొసీజర్లను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఉద్యోగులు, పెన్షనర్లు కోరుకున్నట్టుగా వారికి ఆమోదయోగ్యమైన రీతిలో ఈహెచ్ఎసు అమలు చేయబోతున్నామన్నారు.

**ఆరోగ్య మిత్రలతో చర్చలు సఫలం:**

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మెబాట పట్టిన ఆరోగ్య మిత్రలతో మంత్రి దామోదర రాజనర్సింహ జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి వేతనాలు పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి హామీతో ఆరోగ్య మిత్రలు సమ్మె విరమణకు ఒప్పుకున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ హాస్పిటల్స్ ఆర్గనైజేషన్లలో దాదాపు 900 మంది ఆరోగ్య మిత్రలు పనిచేస్తున్నారు. సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఇప్పటికీ పాత వేతనాలే ఇస్తుండటంతో దుర్భర స్థితుల్లో బతుకులు వెళ్లదీస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మెబాట పట్టారు. తాజాగా మంత్రి జరిగిన చర్చలు సఫలం కావడంతో సమ్మె విరమించబోతున్నారు.

# ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు..

**– వాల్మీకి విద్యాసంస్థల అధిపతి యాదగిరి శేఖర్ రావుకు ట్రస్మా నాయకుల సంపూర్ణ మద్దతు...**

**– ట్రస్మా పాఠశాలలన్నీ బహిరంగ మద్దతు...**



సెప్టెంబర్ /20: హుజురాబాద్ కాంసెన్సీ ఇంచార్జ్ కుమార్ యాదవ్ కొంగల. త్వరలో జరగబోయే కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వాల్మీకి విద్యాసంస్థల అధిపతి యాదగిరి శేఖర్ రావుకు ట్రస్మా నాయకులు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావును ట్రస్మా నాయకులు కలిశారు.అనంతరం వారు మాట్లాడుతూ%ౌ%. యాదగిరి శేఖర్ రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రైవేటు విద్యాసంస్థల ప్రయోజనాల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలను వేధిస్తున్న ప్రభుత్వ అధికారుల నుండి కాపాడడం కోసం ప్రభుత్వంతో పోరాటం చేశాడని అన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ఆర్థిక సంక్షోభంలో ఉండగా అందులో పని చేస్తున్న లక్షలాది ఉపాధ్యాయులకు ఉపాధి లేక కూరగాయలు అమ్మడం ఇతర వృత్తులు చేస్తూ పొట్ట పోసుకుంటున్న పరిస్థితులను చూసి అప్పుడున్న సీఎం కేసీఆర్ కు ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల దయనీయమైన స్థితిని తెలియజేసి వారికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలకు 2000 రూపాయలు 25 కిలోల సన్న బియ్యం ఇప్పించాడని అన్నారు.కరోనా సమయంలో చిన్నపాటి సహాయం కూడా ఇతరులు చేయలేని పరిస్థితిలో ఉన్న సమయంలో ప్రభుత్వంతో మాట్లాడి ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఆయాలు అటెండర్లు డ్రైవర్లకు ఇవి లభించాయని వారన్నారు. ఇంతే కాకుండా ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారని అన్నారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు తమ గొంతు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం ఉండగా కేవలం ప్రైవేటు రంగంలో పని చేసే వారి సమస్యలు ప్రస్తావించేవారు శాసనమండలిలో ఇప్పటివరకు లేరని యాదగిరి శేఖర్ రావును పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలో పని చేసే చిరు ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అందులో పని చేసే ఉద్యోగులు ఉపాధ్యాయులు డ్రైవర్లు ఆయాలు యాదగిరి శేఖర్ రావుకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థల యజమానులకు అందులో పని చేసే ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం పోరాటం చేసిన యాదగిరి శేఖర్ రావు కోసం ట్రస్మా పాఠశాలలన్నీ బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు సుంకిశాల సంతోష్ రావు జిల్లా నాయకులు హుజురాబాద్ అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్ యాదవ్,మాజీ అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, సంపత్ రావు, జిల్లా నాయకులు మాడిశెట్టి ప్రసాద్, పాడి విజయపాల్ రెడ్డి, ఏనుగు మహిపాల్ రెడ్డి, మంచికట్ల గోపాల్, పి.సతీష్,రవీందర్, విన్సెంట్, వెంగళరావు, కిరణ్ కుమార్, తిరుపతి యాదవ్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మెట్ పల్లి ( మన వెలుగు ) సెప్టెంబర్ 20 : ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి,భర్తిపూర్, మూలరాంపూర్,ఏర్ధ%శీ%డి,కేషపూర్, కోజన్ కొత్తూర్, ఇబ్రహీం పట్నం, కోమటికొండపూర్,వర్షకొండ, డబ్బా, ఎర్రపూర్, అమ్మక్కపేట్ గ్రామాలకు 62 మంది లబ్ధిదారులకు రూ. 6,207,192 విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారుల గ్రామలకు వెళ్లి పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు ఎల్లాల దశరథ్ రెడ్డి, నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్, నోముల లక్ష్మారెడ్డి , ఎలేటి చిన్నారెడ్డి , గుంటి దేవన్న, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ ఆర్యవైశ్య విద్య వివాహ సహాయ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం కోరే వారు నుండి దరఖాస్తుల స్వీకరణ

సెప్టెంబర్ 20 (పాల్వంచ టౌన్ ప్రతినిధి )పాల్వంచ టౌన్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో ఉన్న శ్రీ ఆర్యవైశ్య విద్య వివాహ సహాయ ట్రస్టు ద్వారా సహాయం కోరు పేద ఆర్యవైశ్యుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు శ్రీ వాసవి ఆర్యవైశ్య విద్యా వివాహ సహాయ ట్రస్ట్ అధ్యక్షులు సి.హెచ్ .దేవి ప్రసాద్ శుక్రవారం నాడు పతికా ప్రకటన పేర్కొన్నారు .పేద ఆర్య వైశ్యులకు సహాయం అంద జేయటమే ట్రస్ట్ చేయమని పేద ఆర్యవైశ్యుల విద్యా వివాహమునకు ఆహ్వానం అందించే సదుద్దేశంతో 2012లో ట్రస్టు ను ఏర్పాటు చేయటం చేయట మైనదని తెలిపారు .ట్రస్టు ద్వారా ఇప్పటివరకు సుమారు 290మందికి విద్యార్థులకు విద్యకు 15 మంది మహిళలకు వివాహ నిమిత్తం సుమారు 15 లక్షలు పైగా ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా విద్యా వివాహ మాకు సహాయం అంద జేయుటకు పేద ఆర్యవైశ్యుల నుండి దరఖాస్తు కోరుకుంటున్నామని పాల్వంచ ,కొత్తగా కొత్తగూడెం, చంద్రు గొండ ములక ల పల్లి దమ్మ పేట బూర్గంపాడు ,లక్ష్మీదేవి పల్లి, చుంచు పల్లి, సుజాత నగర్, అన్నపు రెడ్డిపల్లి మండలాలకు చెందిన పేద విద్యార్థులకు 2024 సంవత్సరానికిలో 2024 సెప్టెంబర్ 20 నుంచి సెప్టెంబర్ 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు .ఇతర వివరాల కోసం సెల్ నెంబర్లలో 9848183504,98 48723131,9848071423 ,944099 1682 ల ను సంప్రదించాలని తెలిపారు పేద ఆర్య వైశ్యులకు సహాయం చేయడం తమ ట్రస్ట్ లక్ష్య మని దేవి ప్రసాద్ ఒక ప్రకటన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీను నాయక్ ను సన్మానించిన రహీం షరీఫ్

సెప్టెంబర్ 20: (సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ )సంస్థాన్ నారాయణ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన కరంటోతు శ్రీను నాయక్ ని మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి నాయకత్వం లో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలుని ప్రజలకు తెలియుజేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.మండల సమస్యలు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్లి సమస్యలు త్వరగా పరిష్కారిస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు రత్తుపలి యాదయ్య, కూరమిదే గోపాల్, జక్కలి విక్రమ్,చిలుకూరి శ్రీనివాస్, అందే యాదయ్య, జక్కల యాదయ్య, కుందరపు యాదయ్య,గునిగంటి రాజు, కొర్ర నాను నాయక్,ఏపూరి శివయ్య మెంగ యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

# ప్రతి సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు సమాచార చట్టం హక్కు

**– సమాచార హక్కు చట్టం పరిరక్షణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి...**



హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 20 : ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా ప్రభుత్వాలు వ్యవరించాలని ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం అని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి మరియు పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు, జరిమానాలను విధించే విదంగా పొందుపరచడం జరిగింది అని ఇది ప్రతి సామాన్యుడు గమనించాలని మన హక్కుల కోసం ఎంతవరకైనా ముందుకెళ్లాలని అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి అని ఆమె అన్నారు.వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. అని సూర స్రవంతి పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల పరిస్థితి నిధుల కొరతతో అభివృద్ధికి తీవ్రజాప్యం

భద్రాద్రి కొత్తగూడెం మండల రిపోర్టర్ 20 09 2024 తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీల పరిస్థితి నిధుల కొరతతో అభివృద్ధికి తీవ్రజాప్యం ఏర్పడుతుంది కనీసం గ్రామపంచాయతీ వీధిలో లైట్లు గాని పారిశుద్ధ్యం కానీ బ్లీచింగ్ నిర్వహణ గాని ఎటువంటి కార్యక్రమాలు సరిగా జరగకపోవడం బాధాకరం ఇదే విషయాన్ని మండల అధికారులు జిల్లా అధికారులకు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు సరిగా రావడం లేదని ఎంపీడీవో స్థాయి అధికారులు చెప్పినా కూడా ఫలితం లేకపోయింది గ్రామాల్లో పనిచేసే పంచాయతీ కార్యదర్శులను అడగగా మా యొక్క సొంత నిధులతో ప్రస్తుతం మేము నడుపుతున్నాము అని వారు చేస్తున్నారు మరి రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను గాలికి వదిలేసి అభివృద్ధి చేస్తున్నాము అని చెప్పడం తప్ప క్షేత్రస్థాయిలో ఏమీ లేదు అని సేవాలాల్ సేన రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బాధావత్ శ్రీను నాయక్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు అంగోత్ నగేష్ మరియు రైతు సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ భద్రు నాయక్, భూక్యా రాములు జరపుల బాలకృష్ణ,కత్తి ప్రశాంత్ పాల్గొన్నారు

# బీసీల ధర్నా మండల కలెక్టర్ల కార్యాలయాల ముట్టడి

హైదరాబాద్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 20 :రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య మరియు బీసీ సంఘాల పిలుపుమేరకు కలెక్టర్ ఆఫీసులో మరియు మండల ఆఫీసులు రాష్ట్ర ప్రభుత్వ ఆఫీసులను దిగ్బంధము చేసి మెమొరండం సమర్పించారు. ఇందులో భాగంగా శేర్లింగంపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు బీసీ ఫెడరేషన్ శేరిలింగంపల్లి బిసి సంక్షేమ సంఘం మియాపూర్ బీసీ సంఘం కలిసి మెమరాండం సమర్పించారు . కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ 42 శాంతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగింది తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాలు 42 శాతం రాబోవు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వాలని ఓయూ కుమార్ మరియు బత్తుల సిద్దేశ్వర్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అమరాన్ని నిరాహారదీక్ష చేయడమే కాకుండా అన్ని జిల్లాల్లో మండలాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని సర్పంచ్ నుండి మేయర్ వరకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేసారు . ధర్నా కార్యక్రమంలో ఎం ఆర్ ఓ ఆఫీసులో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని అదేవిధంగా బడ్జెట్లో మేమెంతో మాకు అంత కేటాయించాలని చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించుటకు గాని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాలని మరియు విద్యా వైద్యం ఉపాధి రోటీకప్రా మఖాన్ సిద్ధాంతం ప్రకారం బీసీలకు ఎస్సీ ఎస్టీ పేదలందరికీ బడ్జెట్లో నిధులు కేటాయించి సామాజిక న్యాయం జరిగే విధంగా ఖర్చు చేయాలని కోరారు రాజకీయ సామాజిక న్యాయం ముఖ్యం ఆత్మగౌరవం బీసీలకు కావాలి అందుకుగాను ఈ అగ్రవర్ణాలు అడుక్కుంటే అధికారం ఇవ్వరు అన్ని పార్టీల ఆధిపత్యం వారి చేతుల్లోనే ఉంది అందుకుగాను మేమెంతో మాకు అంత మన ఓటు మనమే వేసుకుందామని బీసీలందరూ ఐకమత్యంతో ఏకమై రాజ్యాధికారం దిశగా ఉద్యమం పోరాటం చేయడం జరుగుతుంది బేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాలకు బీసీ కులాలకు అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పిలుపునిస్తూ అధికారం వచ్చేవరకు మనం విశ్రమించరాదని ఉద్యమమే ఊపిరి పోరాటమే మన లక్ష్యం అధికారమే అంతిమం అని పిలుపునిచ్చారు బేరి రామచంద్ర యాదవ్ బీసీ కులాలన్నీ ఏకం కావాలని మన లక్ష్యం సిద్ధించే వరకు మీతో పాటు నేను ఉంటానని తెలుపుతూ స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చేవరకు ఎన్నికలను జరగనివ్వమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తమ సందేశంలో కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం బీసీలకు కేటాయించాలని స్థానిక



ఎన్నికల్లో రిజర్వేషన్ తప్పకుండా ఇవ్వాలని బడ్జెట్ లో 50శాతం బీసీలకు కేటాయించాలని మేము 56శాతం ఉన్నా మాకు 50శాతం నిధులు ఖర్చు చేయడం లేదు ఖర్చు చేయాలని విద్యా ఉద్యోగం మరియు ఉపాధి రంగాల్లో పేదలకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. చట్టసభల్లో కూడా మాకు 50 శాతం రిజర్వేషన్ కావాలని ఆర్కే సాయన్న పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి కృష్ణ మియాపూర్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ కార్యదర్శి నరసింహ యాదవ్ శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, యువజన సంఘం అధ్యక్షులు , కే నరసింహ యాదవ్, నెహ్రూ నగర్, ఈశ్వర్ గౌడ్, హరికృష్ణ చారి, బీసీ సంఘాల అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్దలందరు పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ కార్యక్రమం జై బిసి బీసీల ఐక్యత వర్ధిల్లాలి 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి వెంటనే స్థానిక ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని స్లోగన్లతో ఎమ్మార్వో ప్రాంగణం మారు మురిగింది. ఎంఆర్ఓ కు మెమోరాండం సమర్పించడంతో విజయవంతం చేయడం జరిగింది.

## విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తికి నష్టపరిహారం అందజేసిన ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ ( మన వెలుగు ) సెప్టెంబర్ 20: రెండేళ్ల క్రితం విద్యుత్ షాక్ గురైన సెంట్రింగ్ కూలీ త్రిపాల్ నాయక్ జగద్గిరిగుట్టలోని రాజీవ్ గృహకల్పలోని రెండవ అంతస్తులు పనిచేస్తుండగా పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ వైర్ తగలడంతో శరీరం పాక్షికంగా కాలి గాయాల పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి బాధితుడిని ఆదుకోవాలని ఆదేశించి . ఈ సందర్భంగా ఇటీవల బాధితుడికి విద్యుత్ శాఖ నుంచి రెండు లక్షల రూపాయల నష్ట పరిహారం మంజూరు కాగా ఈరోజు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడు త్రిపాల్ నాయక్ కు విద్యుత్ శాఖ అధికారులు శాంక్షన్ చేసిన చెక్కును అందజేశారు.



## ముందు చూపులేకనే పెరిగిన నిత్యావసర ధరలు..

మండల రిపోర్టర్ ఎస్కే జానీ పాలకులకు ముందు చూపులేకనే పెరిగిన నిత్యావసర ధరలు.. భారత జాతీయ మహిళా సమాఖ్య( శుక్రవారం కేంద్రంలో.పాలకుల అనుసరిస్తున్న విధానాల వల్లనే పేద మధ్యతరగతి ప్రజలు మూడు పూటలా కడుపునిండా తినే పరిస్థితి లేకుండా పోయిందని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వీసంశెట్టి పద్మజ. మహిళా సమాఖ్య పట్టణ కార్య వర్గ సమావేశంలో ఆమె మాట్లాడు తు పెరిగిన నిత్యవసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకులకు ముందు చూపు లేకపోవడంతో రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విచ్చలవిడిగా నిత్యవసర వస్తువులపై, పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై ధరలు పెంచుతూ సామాన్యులు మోయలేని భారం మోపుతూ రాక్షస ఆనందం పొందుతున్నారని విమర్శించారు. అంతర్జాతీయ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయని సాకుతో విచ్చలవిడిగా ధరలను పెంచుతూ అదే అంతర్జాతీయ స్థాయిలో కూడా ధరలు తగ్గినప్పుడు ధరలు తగ్గించకుండా సామాన్యులను దోచుకుంటున్నారని అన్నారు. పెరిగిన. టమాటా కూరగాయలు గ్యాస్ వంటనూనెలు ఇతర నిత్యవసర ధరలను తక్షణమే తగ్గించే ప్రయత్నాలు చేయాలని లేని పక్షంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ధరలు తగ్గేంత వరకు పోరాటాలు. ఉధృతం చేస్తామని పాలకులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు.కూడలి సంఘమిత్ర,కమటం ఈశ్వరమ్మ,. అనసూర్యమ్మ. త్రివేణి కామిశెట్టి అప్పలమ్మ. మోతే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు




# వీటిని వదిలేయండబ్బా.. సంతోషం మీ వెంటే ఉంటుంది..



ప్రస్తుతం చాలా మంది లైఫ్ స్టైల్ అస్తవ్యస్తంగా మారింది. సంతోషం, ఎంజాయ్, హ్యాపీ, జాయ్ వంటివి లేకుండానే జీవితాలు గడిచిపోతున్నాయి. ఇంట్లో మనశ్శాంతి కరువు అవుతుంది. బయట కంఫర్టబుల్ లేని లైఫ్ వల్ల ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారు. ఎదుటి వారితో ఇబ్బంది, ఇంట్లో వారితో గొడవలు, అయిన వారితో నో రిలేషన్, కానివారితో కయ్యాలు అంటూ లైఫ్ చాలా డిఫికల్ట్ గా మారుతుంది. ఇలాంటి లైఫ్ నే లీడ్ చేస్తున్నారు చాలా మంది. మరి లైఫ్ బాగుండాలంటే ఏం చేయాలి? ఎలాంటి లైఫ్ స్టైల్ వల్ల జీవితం అందంగా మారుతుంది. ఎలంటి టిప్స్ వల్ల సంతోషంగా ఉండవచ్చు అని ఆలోచిస్తున్నారా? అయితే జస్ట్ సింపుల్ ఈ ఆర్టికల్ ను పూర్తిగా చదివేసేయండి చాలు. మీకు కొన్ని చిన్న చిన్న టిప్స్ తెలుస్తాయి. కానీ అవి పెద్ద రిలీఫ్ ను ఇస్తాయి. లైఫ్ బాగుండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాల్సిందే అంటున్నారు నిపుణులు. కొన్నింటికి దూరంగా, కొందరికి దగ్గరా ఉండాలి. మనకి తెలిసి తెలియక చేసే కొన్ని అలవాట్లే మనల్ని ఎక్కువ బాధ పడేతుంటాయి. వాటి కారణంగా మనం తెలియకుండానే ఎక్కువగా ఎక్కువగా ఎఫెక్ట్ అవుతున్నాం.తప్పులు. మన తప్పులు మనకు అసలు తెలియవు. కానీ ఎదుటి వారి తప్పులు మాత్రం ఇట్టే కనిపిస్తాయి. అందుకే ఎప్పుడు కూడా ఇతరులు చేసే పనులు తప్పు అని, వారు ఏం చేసినా నెగటివ్ అంటూ మాట్లాడవద్దు. వారి మీద ద్వేషం పెంచుకోవద్దు. దీని వల్ల మానసిక ప్రశాంతత పూర్తిగా దెబ్బ తిని వారి కంటే దారుణంగా మీరు మారే అవకాశం ఉంది జాగ్రత్త. ఎదుటి వారి బాధ. ఎదుటి వారు ఏదైనా సమస్యతో బాధపడుతుంటే మనకు బాధ అనిపించాలి. లేదంటే జస్ట్ నార్మల్ గా అనిపించాలి. అప్పుడే మీ మనసు మంచిది అని అర్థం చేసుకోవచ్చు. కానీ ఎదుటి వారి బాధను మీరు సెలబ్రేట్ చేసుకుంటున్నా?, వారి బాధను మీరు సంతోషంగా ఫీల్ అయినా మీ మెంటాల్టీ రాక్షసత్వంతో కూడుకున్నదని అర్థం చేసుకోవచ్చు. సో ఇది మీలో ఉంటే ఇప్పుడే చెప్పకుండీలో వేసేయండి. ఎదుటి వారి బాధలో సంతోషాన్ని వెతుక్కోవద్దు. కోపం:చిన్న సమస్య ఉన్నా పెద్దగా అరవడం, ప్రతి ఒక్కరి మీద అజమాయిషీ చెలాయించడం, పెద్దరికం నిలబెట్టుకోకపోవడం వంటివి కోపం వల్లనే జరుగుతాయి. అందుకే ఈ కోపం అస్సలు మంచిది కాదు. మీ కోపం వల్ల ఇతరులకు బాధ అనిపిస్తుంది. కోపంలో చాలా తప్పులు చేయడం కూడా సహజమే. మాటలు కూడా కంట్రోల్ లో ఉండవు. ఒకరిని మాటలు అన్న తర్వాత మీరు బాధ పడినా సరే ఆ మాటలు వెనక్కు తీసుకోలేరు. సో కోపాన్ని కంట్రోల్ చేసుకోండి. మీ వల్ల అవడం లేదా? వాకింగ్, వ్యాయామం, యోగా వంటివి చేయండి. చాలా కూల్ గా ఉంటారు. కోపంలో ఇతరులు అరుస్తూ ఉన్నా సైలెంట్ గా కూర్చోవడం కూడా కష్టమే. కానీ రియాక్షన్ వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో కూడా ఒకసారి ఆలోచించండి. పోల్చుకోవడం: మీ లైఫ్ మీకు ప్రత్యేకం. ఇతరులతో అసలు పోల్చుకోవద్దు. ఇతరులతో పోల్చుకోవడం వల్ల నష్టమే ఎక్కువ. ఉన్నదాంట్లో సంతోషంగా ఉన్నప్పుడే మీ ఆరోగ్యం బాగుంటుంది. బాధ పడరు. స్వార్థం: ఈ క్వాలిటీ వల్ల చాలా సమస్యలు వస్తాయి. అన్నీ సార్లు స్వార్థం ఉండటం మనిషికి మంచిది కాదు. స్వార్థం వల్ల మీకు మంచి జరగాలి కానీ ఎదుటి వారికి నష్టం జరగవద్దు. ఇలా చేస్తే మనశ్శాంతి కరువు అవుతుంది. సో ఇది మనకి మంచిది కాదన్నమాట. అందుకే, స్వార్థాన్ని విడిచిపెడితే హ్యాపీగా ఉండవచ్చన్నమాట. ఏది జరిగినా సరే మన మంచికే అనుకోండి. అందరు మనవారే అనుకుంటే మీ లైఫ్ హ్యాపీగా ఉంటుంది. అదే విధంగా, ఇతరులకి సాయం చేయడం కూడా జర అలవాటు చేసుకోండి. ఈ లక్షణాలు కొన్ని కష్టంగా అనిపించినా మంచి ఫలితాలను అందిస్తాయి.

# ఆరోగ్యంగా ఉండాలంటే..



అందంగా ఉండటంతో పాటు ఆరోగ్యంగా ఫిట్‌గా ఉండాలని చాలా మంది భావిస్తారు. దీనికోసం ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తారు. ఆహార విషయంలో అయితే చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఈరోజుల్లో అయితే ఆరోగ్యంగా ఉండాలని.. వ్యాయామం, జిమ్ వంటివి చేయడంతో పాటు ఫుడ్ విషయంలో అయితే తప్పకుండా జాగ్రత్త వహిస్తున్నారు. కొందరికి ఇంట్లో వండే ఆహారం ఇష్టం లేక బయట ఫుడ్ తింటారు. దీనివల్ల అనేక అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటారు. అలాగే బరువు కూడా అధికంగా పెరుగుతారు. ఇలా చెడు కొలెస్ట్రాల్ బాడీలో ఎక్కువ అయితే ఊబకాయానికి దారితీస్తుంది. అలాగే కడుపు నొప్పి, అజీర్ణం వంటి సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి ఆహార విషయంలో తప్పకుండా జాగ్రత్తలు వహించాలి. బయట ఫుడ్ తినాలని ఉందని, టేస్టీగా ఉందని కొందరు కంట్రోల్ చేసుకోకుండా తినేస్తారు. తినడం ఆరోగ్యానికి మంచిది కాదని తెలిసిన కూడా.. వాటినే తినడానికి ఇష్టపడతారు. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కూడా బయట ఫుడ్ తింటారు. వీటిని తగ్గించి ఇంట్లోనే తయారు చేసిన ఆహారంతో ఆరోగ్యంగా ఉండాలి. ఎలాంటి సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉండాలంటే అందరూ కూడా తప్పకుండా ఈ ఆరు సూత్రాలు పాటించాలి. మరి ఆ ఆరు సూత్రాలేంటో చూద్దాం.అన్నంలో ఎక్కువగా కార్బోహైడ్రైట్లు ఉంటాయి. ఇవి ఆహారంలో తక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే వీటివల్ల తొందరగా బరువు పెరుగుతారు. కాబట్టి కార్బోహైడ్రైట్లు ఎంత తక్కువగా ఉంటే అంత మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. చాలామంది బ్రౌన్ రైస్, బ్రౌన్ బ్రెడ్ వంటి వాటికి దూరంగా ఉంటారు. కానీ వీటిని తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. రోజూ కాకపోయిన అప్పుడప్పుడు అయిన కూడా వీటిని తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందులోని పిండి పదార్థాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని చెబుతున్నారు. ఎక్కువ మందికి ఆరోగ్యమైన ఆహారం కంటే జంక్ ఫుడ్ అంటేనే ఇష్టం. వీటికి దూరంగా ఉండి తాజా పండ్లు, కూరగాయలు, గుడ్లు, ఆకుకూరలు వంటివి ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు. వారంలో కనీసం మూడు రోజులు అయిన వీటిని తీసుకోవాలి.అస్సలు నీరు తాగకపోతే బాడీలో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. యాక్టివ్‌గా ఉండరు. అదే రోజుకి సరిపడా నీరు తాగితే ఆరోగ్యంగా ఉంటారు. ఆకలి కూడా నియంత్రణలో ఉంటుంది. ఈరోజుల్లో తినేటప్పుడు అందరూ కూడా టీవీ, మొబైల్ వంటివి చూస్తూ తింటారు.

# గోధుమ పిండి వాడుతున్నారా? మీరు డేంజర్‌లో ఉన్నట్టే!



ఎన్‌సిఆర్‌లో 500 మంది ప్రజలు కల్తీ బుక్‌వీట్ పిండిని సేవించి అస్వస్థతకు గురయ్యారు. ఇటీవలి సంఘటనలో, ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లో ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఎస్‌డీఏ) అధికారులు జరిపిన దాడిలో షాకింగ్ ఆవిష్కరణ జరిగింది. పిండి ప్యాకెట్లలో కలిపిన 400 కిలోల రాతి పొడిని అలబాస్టర్‌గా గుర్తించారు. సాధారణ కల్తీలను గుర్తించడం చాలా కీలకం. గోధుమ పిండి, గోధుమ గింజల నుండి తయారవుతుంది, సాధారణంగా లేత గోధుమరంగు నుండి తెలుపు రంగు వరకు ఉంటుంది. మెషిన్-గ్రౌండ్ పిండి చాలా మెత్తగా ఉంటుంది. ఆహారం, అందుకు వాడే పదార్థాల కల్తీ కారణంగా మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే పంటల దిగుబడి కోసం రైతులు ఇష్టానుసారం పెస్టిసైడ్స్ వాడుతున్నారు. వాటి అవశేషాలు పంటల్లో ఉంటున్నాయి. దీని కారణంగానే అనేక దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంత మంది స్వలాభం కోసం పంటల దిగబడి నుంచి అన్నీ కల్తీ చేస్తున్నారు. విషపూరిత రసాయనాలు వాడుతున్నారు. దీంతో చిన్న పిల్లల్లో కూడా అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా గోధుమ పిండిలో, తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఢిల్లీ-పొట్టును కలిగి ఉండదు, అయితే రాయి-నేల పిండి ముతకగా ఉంటుంది, కొంత పొట్టును కలిగి ఉంటుంది మరియు వగరు వాసన కలిగి ఉంటుంది. గోధుమ పిండిని కల్తీ చేయడానికి ఇసుక మరియు ధూళి సుద్ద పొడి, అదనపు ఊక. కార్న్‌ఫ్లోర్ లేదా యారోరూట్ పౌడర్ కలుపుతున్నారు. ఇవి పిండి యొక్క పోషక విలువలను తగ్గిస్తుంది. ఆరోగ్యానికి హానికరం. సాధారణ కల్తీలు సుద్ద, టాల్కమ్ పౌడర్, రంపపు పొడి మరియు బెంజాయిల్ పెరాక్సైడ్ వంటి ప్రమాదకరమైన రసాయనాలు జీర్ణ సమస్యలకు, శ్వాసకోశ సమస?్యలు తలెత్తే అవకాశం ఉంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు దారితీయవచ్చు.

# మెదడు చురుగ్గా ఉండాలంటే..




అందరిలో స్మార్ట్‌గా ఉండాలని చాలా మంది భావిస్తారు. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో.. మెదడు కూడా ఆరోగ్యంగా, చురుకుగా ఉండటం అంతే ముఖ్యం. అయితే మెదడు బాగా పనిచేయాలంటే మన శరీరానికి కావాల్సిన పోషకాహారం ఉండాలి. అప్పుడే ఎల్లప్పుడూ చురుకుగా ఉంటారు. అయితే మెదడు అనేది చురుకుగా పనిచేయాలంటే కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవాలి. శారీరకంగా, మానసికంగా సంతోషంగా ఉంటూ.. సరైన ఆహార పదార్థాలు తీసుకుంటేనే జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అయితే మెదడు జ్ఞాపకశక్తి పెరిగి చురుకుగా పనిచేయాలంటే తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు ఏంటో మరి చూద్దాం. ఆరోగ్యానికి నట్స్ చాలా మేలు చేస్తాయి. వీటిని డైలీ తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. బాదం, పిస్తా, వాల్‌నట్స్, గింజలు వంటి వాటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. వీటివల్ల మెదడు జ్ఞాపకశక్తి పెరుగుతుంది. పిల్లలను చిప్స్ వంటి మసాలా ఫుడ్స్ అలవాటు చేయకుండా వీటిని అలవాటు చేస్తే వాళ్ల మెదడు పనితీరు మెరుగుపడటంతో పాటు ఆరోగ్యంగా కూడా ఉంటారు.వేరుశనగ గింజల్లో శరీరానికి మంచి చేసే కొలెస్ట్రాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఇందులోని అన్‌శ్యాచురేటెడ్ కొవ్వులు వెంటనే తక్షణ శక్తిని ఇస్తాయి. అలాగే మెదడు పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. క్యాలీఫ్లవర్, క్యాబేజీ, బ్రకోలి, పాలకూర, తోటకూర వంటి ఆకుకూరలు తినడం ఆరోగ్యానికి మంచిది. ఇందులోని పోషకాలు మెదడు సంబంధిత సమస్యను తగ్గించి దాని పనితీరును మెరుగుపర్చడంలో సాయపడుతుంది.

వీటిలో ఉండే ఫైబర్ మెదడు చురుకుగా పనిచేసేలా చేస్తుంది. ఆరోగ్యానికి మేలు చేసే బెర్రీస్ పండ్లను తింటే తెలివిగా ఉంటారు. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. అలాగే ఒత్తిడి కూడా తగ్గుతుంది. ఈ పండ్లు అన్ని వయస్సు గల వారు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండటంతో పాటు జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. వీటితో పాటు యాపిల్, అవకాడో, విటమిన్ సి ఎక్కువగా ఉన్న పండ్లు తిన్న మెదడు చురుకుగా పనిచేస్తుంది. సాల్మన్ చేపలు: సాల్మన్ చేపల్లో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాల వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలాగే మెదడులోని కణాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.
ఆందోళన, డిప్రెషన్, ఒత్తిడి వంటి వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు.

## వర్షాకాలంలో ఈ పోషక పదార్థాలు తీసుకోండి..

వాతావరణంలో మార్పులు వల్ల వర్షాకాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటివి వస్తాయి. ఒక్కసారి వర్షం పడితే చాలు.. వెంటనే సీజనల్ వ్యాధులు వచ్చేస్తాయి. దీంతో డెంగీ, మలేరియా వంటివి కూడా వస్తాయి. ఇవి ఒకసారి వస్తే వీటిని తగ్గించడం కూడా చాలా కష్టం. సీజనల్‌గా వచ్చే వ్యాధులు వస్తే బాడీలో రోగనిరోధక శక్తి వెంటనే తగ్గిపోతుంది. కాబట్టి వర్షాకాలంలో పోషకాలు ఉండే కొన్ని ఆహార పదార్థాలను తీసుకోవాలి. అప్పుడే ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారు. అరటి పండ్లు: ఆరోగ్యానికి అరటి పండ్లు ఎంతో మేలు చేస్తాయి. ఇందులోని పోషకాలు, విటమిన్లు వ్యాధినిరోధక శక్తిని తొందరగా పెంచుతాయి. జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లకు అరటి పండు బాగా ఉపయోగపడుతుంది. అరటి పండ్లు తీసుకోవడం వల్ల పొట్ట తొందరగా నిండుతుంది. దీంతో ఈ సీజన్‌లో బయట ఫుడ్ తినరు. అప్పుడు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి రోజులో కనీసం ఒకసారైన అరటిపండును తినడం అలవాటు చేసుకోండి. గుడ్లు: పోషకాలు ఎక్కువగా ఉండే గుడ్లు ఆరోగ్యానికి చాలా మంచిది. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు అందరు కూడా గుడ్లు తినవచ్చు. ఇందులోని ప్రొటీన్లు బలంగా ఉండేలా చేస్తుంది. అలాగే కండరాలను స్ట్రాంగ్ చేసి, వ్యాధినిరోధక శక్తిని పెంచడంలో గుడ్లు ప్రధాన పాత్ర వహిస్తాయి. అయితే వర్షాకాలంలో ఎక్కువగా దగ్గు, జలుబు వంటి ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండటంలో గుడ్లు సహాయపడతాయి. రోజూ ఉదయం లేదా సాయంత్రం ఉడికించిన గుడ్లు తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు.మొక్కజొన్న: మొక్కజొన్న పొత్తుల్లో చాలా పోషకాలు ఉంటాయి. ఉడికించిన లేదా కాల్చిన పొత్తులను తింటే ఆరోగ్యంగా ఉంటారు. ఇందులో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే బరువును అదుపులో ఉంటుంది. అలాగే ఇందులోని ల్యూటిన్, ఫైటోకెమికల్స్ కంటి చూపును మెరుగుపర్చడంలో బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి తినే డైట్‌లో మొక్కజొన్న ఉండేట్లు చూసుకోవడం ఆరోగ్యానికి మేలు.



# పింపుల్స్ వేధిస్తున్నాయా?

పింపుల్స్ తో చాలా మంది బాధ పడతారు. ఫేస్ అందంగా ఉండాలని చాలా మందికి ఉంటుంది. కానీ స్కిన్ పాడవడం, పొడిబారడం, పింపుల్స్, నల్ల మచ్చలు వంటివి బాధ పెడుతుంటాయి. మరీ ముఖ్యంగా మొహం మీద కురుపులు ఉంటే అసలు బాగోదు కదా. ఈ సమస్యలతో బాధ పడేవారు చాలా మంది ఉన్నారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న, ఎన్ని పార్లర్స్ కు వెల్లినా సరే కొంత మందికి ఈ సమస్య తీరడం లేదు. పింపుల్స్ వచ్చాయంటే అంత తేలిగ్గా వెళ్లవు కూడా. మొటిమలు వచ్చాక మచ్చలు పడతాయి. అందుకే చాలా మంది పింపుల్స్ సమస్యను తగ్గించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా నో యూజ్ అంటారు కొందరు. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే కొన్ని పండ్లు తింటే పింపుల్స్ రాకుండా చూసుకోవచ్చు. ఇంతకీ అవేంటి అనుకుంటున్నారా? అయితే ఈ ఆర్టికల్ ను పూర్తిగా చదివేసేయండి. బెర్రీలు:మొటిమలను తగ్గించే వాటిల్లో బెర్రీలు ముందు వరుసలో ఉంటాయి. ఈ స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీలు, రాస్ప్బెర్రీలు, బ్లాక్ బెర్రీల్లు మొటిమలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అంటున్నారు నిపుణులు. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా ఉంటాయి. ఇవి మొటిమలను తగ్గిస్తాయి. సో స్ట్రాబెర్రీ, బ్లూ బెర్రీ వంటి బెర్రీ ఫ్రూట్ లు కనిపిస్తే వదలకండి. కేకుల మీద ఉన్న బెర్రీలను చాలా మంది తినడానికి ఇష్టపడరు. కానీ ఇవి మీకు మంచి హెల్ప్ అవుతాయి. యాపిల్:యాపిల్ ను తినడం వల్ల కూడా మొటిమలు రావు అంటున్నారు నిపుణులు. మొటిమలతో బాధ పడేవారు యాపిల్‌ను డైలీ లైఫ్ లో భాగం చేసుకోవాలి. ఇందులో ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి చర్మాన్ని అందంగా మార్చడంలో సహాయం చేస్తాయి. ఆరెంజ్:ఆరెంజ్ లు తింటే కూడా పింపుల్స్ కు దూరంగా ఉండవచ్చు. ఇవి విటమిన్ సి మంచి మూలంగా చెబుతుంటారు నిపుణులు. మొటిమల వలన వచ్చే వాపును, మచ్చలను తగ్గిస్తుంది విటమిన్ సి. ఈ ఆరెంజ్ లో ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా చాలా ఉంటాయి. సో వీటిని కూడా తినేయండి. పైనాపిల్: పైనాపిల్ తింటే కూడా మొటిమలు రాకుండా నియంత్రించుకోవచ్చు. ఇందులో ఉండే బ్రోమెలైన్ పింపుల్స్, వీటి నుంచి వచ్చే ఎరుపు, వాపులను తగ్గిస్తుంది అంటున్నారు నిపుణులు.